## ఘనంగా పప్పూరు రామాచార్యులు జయంతి వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త


పప్పూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జిల్లాలో స్వాతంత్ర్య ఉద్యమంలో స్వాతంత్ర్య సమర యోధులు, రాయల సీమ ఉద్యమం ఊపిరి, సాధన పత్రిక సంపాదకులు, ప్రముఖ రచయిత, ధర్మవరం శాసన సభ్యులు, మొట్టమొదటి గ్రంథాల చైర్మన్ పప్పూరు రామాచార్యులు సేవలు చిరస్మరణీయం, ఆయన 127వ జయంతి సందర్భంగా స్థానిక చల్లా కాంప్లెక్స్‌లో సమావేశంలో ఘనంగా నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో, ముఖ్యంగా శ్రీభాగ్ ఒడంబడికలో రాయలసీమ వాదం, రాయలసీమ పేరు ప్రస్తావించిన వారు పప్పూరంవారు. గ్రంథాలయం కోసం ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఇలాగున ఆయన సేవలు చిరస్మరణీయం అని ఇలాంటి వారి చరిత్ర భావి తరాలకు తెలియాలని రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరిఅన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్‌లింగప్రసాద్, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, జ్యోతిర్మయి ప్రిన్సిపాల్ మల్లికార్జున, కరణం మల్లికార్జున బాబు, ఎల్ఐసి మురళీ, ఓబుళరాజు, కరణం నాగరాజు, రోజ్లీ, విజయకృష్ణ, నరసింహులు, బాబా, బిఎస్ఎన్ఎల్ నారాయణ, చాకోలెట్ల గుప్తా తదితరులు పాల్గొని స్మరించారు.

## జగనన్నతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కన్వీనర్ బసవరాజు

బ్రహ్మసముద్రం నవంబర్ 09 ప్రభాతవార్త,


కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

జగనన్నతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యం మని కన్వీనర్ బసవరాజు అన్నారు. మండలంలోని భైరవసముద్రం గ్రామంలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు అందిరిన సంక్షేమఫలాల బుక్‌లెట్‌లను ప్రజలకు అందించారు.ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమఫలాలు ఏప్రభుత్వం అందించలేదని మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి తరువాత మహానేత కొడుకు అయినమన ప్రియతమనేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పక్షాననిలిచి ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అవసరమైన సంక్షేఫలాలు నేరుగా ఇంటివద్దకే అందించిన ఘనత వైసీపి ప్రభుత్వందేనని ప్రజలకు వివరించారు.అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అర్హులైన ప్రతిఒక్కరికి నేరుగా వాలెంటీరుద్వారా సంక్షేమఫలాలు అందించిన వైసీపిని ప్రజలు అశీర్వదించాలని అన్నారు.సచివాలయంలో గ్రామంలో ఏఏ ఫథకంకింద ఎంతమెత్తం అందింది ఎంతమందికి అందింది అన్న ఛాట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రా వీరశైవ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి,పాలబండ్ల చంద్రశేఖర్,అయ్యన్న. సచివాలయ సిబ్బంది,పలువురు వైసీపి కార్యకర్తలు పాల్గొన్నారు

## వైయస్ఆర్ భీమా తక్షణసాయం అందించిన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

బ్రహ్మసముద్రం నవంబర్ 09 ప్రభాతవార్త,


తక్షణసాయం అందిస్తున్న ఎంపిపి

మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో భుధవారం హరిజన వన్నూరప్ప అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొన్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మృతుని కుటుంభసబ్యులను పరామర్శించి వైయస్ఆర్ భీమా తక్షణసాయం 10 వేల రూపాయలను కుటుంభసభ్యులకు అందించారు.వన్నూరప్ప కుటుంభంకు వైసీపి ప్రభుత్వం అండగావుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోవిందప్ప,డీలర్ హనుమంతరెడ్డి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ న్యాయ సేవా దినోత్సవం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త


మాట్లాడుతున్న జడ్జి సుబాన్

జాతీయ న్యాయ సేవా దినోత్సవ మును పుర్కకరించుకుని కళ్యాణదుర్గం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవ సందర్భంగా జడ్జి బి.సుభాన్, న్యాయవాదులు పట్టణ సిఐ, వివిధ చట్టాలపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సుభాన్ మాట్లాడుతూ.. రాజీ మార్గమే రాజమార్గం అలాగే చిన్నచిన్న తగాద కేసులలో రాజీ చేసుకొని ప్రశాంతమైన జీవితం గడపాలని కక్షిదారులకు తెలియజేశారు. అలాగే అనంతపురంలో శాశ్విత లోక్ అదాలత్ ఉంటుందని అందులో కూడా సమస్యలను అర్జీల రూపంలో శాశ్విత లోక్ అదాలత్‌లో ఇచ్చి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షులు టి.దేవేంద్ర, గౌరవ అధ్యక్షులు కరణం తిప్పేస్వామి, కార్యదర్శి భంగి రవికుమార్, ఉపాధ్యక్షులు పట్టాభి, న్యాయవాదులు దాదాఖలందర్, హరిచక్రవర్తి, జి.ఎర్రిస్వామి, టి.సుదర్శన్, న్యాయవాదులు పట్టణ సిఐ హరినాథ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సిడబ్ల్యూఎస్ఎన్ ట్యాబులు పంపిణీ

బెలుగుప్ప, నవంబర్ 9 ప్రభాతవార్త


ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎంఈఓలు

మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు హర్షవర్ధన్‌రెడ్డి, గుండ్లపల్లి గ్రామానికి చెందిన అంజమ్మకు ఎమ్మార్సి మండల విద్యాధికారి మల్లారెడ్డి, హరికృష్ణల చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. బుధవారం రోజున ఆర్డిటి పాఠశాలలో కలెక్టర్ చేతులు మీదుగా ఈ పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

లేపాక్షి, నవంబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ నరసింహనాయుడు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, జెడ్‌పిటిసి, గ్రామస్థాయి అధికారులు హాజరుకావాలన్నారు. సమావేశంలో మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపిపి నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి నివేదికలతో అధికారులు హాజరు కావాలని ఎంపిడిఒ తెలిపారు.

## జగన్‌తోనే సుపరిపాలన



పార్టీ జండా ఎగరవేస్తున్న వైకాపా శ్రేణులు , సమావేశంలో మాట్లాడుతున్న మండల వైకాపా కన్వీనర్

డి.హిరేహాళ్ నవంబరు 9 ప్రభాతవార్త

ప్రజలకు సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమం ఒక్క జగన్‌మోహన్‌రెడ్డితోనే సుసాధ్యమవుతుందని ఈ వవిషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి పిలుపునిచ్చారు. గురువారం ఆయన డి.హిరేహాళ్ మండలం కేంద్రంలోని ఒకటవ సచివాలయంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో ప్రారంభించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, వైకాపాశ్రేణులతోకలసి కార్యక్రమంలోపాల్గొని ప్రసంగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం ఇప్పటిదాకా చేసిన కార్యక్రమాలగురించి అంకెలతోపాటు వివరించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆయన చెప్పారు. ముందుగా వైకాపా శ్రేణులు పార్టీ జండా ఆవిష్కరించి అనంతరం సచివాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టులో ఇచ్చాన హామీల మేరకు నవరత్నాలతో సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చి వారి అభివృద్ధికి బాటులు వేసిన ప్రభుత్వం వేసీపీ అని ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చి ప్రజా ప్రభుత్వ అనిపించుకున్న ప్రభుత్వం సి.ఎం. జగనన్న ప్రభుత్వమన్నారు. ప్రజలు ఈ విషయాలు దృష్టిలో ఉంచుకుని వైకాపా ప్రభుత్వంను మళ్ళీ బలపరుస్తూ జగనన్నకు, మని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి అండగా నిలిచి మరో మారు మీ సేవ చేసుకునే అకాశం కల్పించాలని ఆయన కోరారు.

పార్టీల కతీతం...వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పార్టీల కతీతంగా చేపట్టడం జరిగిందని అర్హులైన అన్ని సామాజిక వర్గాల వారికి జగనన్న పాలనలో సంక్షేమ పథకాలతో న్యాయం జరిగిందని రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగి అభివృద్ధి, సంక్షేమంను ప్రజలు బేరూజీ వేసుకోవాలని ప్రతి కుటుంబం ఏదో రూపంలో ప్రభత్వం నుండి లబ్ది పొందిందని అది గుర్తుచేయడానికే జగనన్న ఈ రాష్ట్రంకు ఎందుకు కావాలన్న అంశంను తెలియ పరిచేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బడుగు, బలహీన వర్గాల వారికి మన రాష్ట్ర సి.ఎం. రాజకీ, విద్య, ఆరోగ్యంగా సమతుల్యతను పాటిస్తూ సమన్యాయం చేసిన విషయాలను మనమందరం గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాత్రికి వైకాపా శ్రేణులందరు మీ వద్దే నిద్రించి మీకష్టాల్లో పాలు పంచుకుంటామని వైకాపా నాయకులు ప్రజలకు తెలిపారు. ఈ కార్యమ్రంలో ఈఓపీఆర్డీ బలరాంరావు, పంచాయతీ కార్యదర్శి రమణ, సచివాలయ సిబ్బంది, జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా ఎగిజక్యూటివ్ సభ్యులు బసవరాజు, మండల ఉపాధ్యక్షుడు లింగయ్య, సర్పంచిలు లక్ష్మి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, రుద్రేష్, ఉపసర్పంచి కరిడి మల్లికార్జున, నాయకులు సింగాడిజగదీష్, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, విద్యా కమిటి ఛైర్మెన్ తొండ వెంకటేష్, యాదవ సంఘం అధ్యక్షుడు సురేష్‌యాదవ్, పులకుర్తి చంద్ర, ప్రహల్లాద, శెట్టర శాంతప్ప, నల్లబండ్ల వంద్రప్ప, నాగయ్య, ఎరిస్వామి, గన్నిగౌడ, ఖాశీంపీర, తిమ్మారెడ్డి, గవిశిద్ద, శంకరప్ప, హనుమంతరెడ్డి, వెంకటేశ్‌రెడ్డి, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

## సామాజిక తనఖీలో రూ.39818 రికవరీ

ధర్మవరం,నవంబర్ 9,ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండలంలో గత నెల 19వ తారీకు నుండి ఈ నెల 9 వరకు 18 గ్రామ పంచాయతీలలో ఎంపిడిఒ సౌజన్య కుమారి,ఏపిఒ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎస్.ఆర్.పి కాంతయ్య సారథ్యంలో 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామి పనులు సామాజిక సాధికార సర్వే 17వ విడత తనీఖీలు నిర్వహించారు.మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామి పథకంలో భాగంగా రూ.10,34,76,318 పనులు చేయగా రూ.సుమారు 40 వేలు సామాజిక తనఖీలో రికవరీ చేశామని జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి ప్రోసిడింగ్ అధికారి శివశంకర్ తెలిపారు.గురువారం ఉపాధి పనులపై సామాజిక తనఖీ బృందం గ్రామాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో పనులు తనఖీ చేసి ఈ నివేధికను సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, ప్రిసైడింగ్ అధికారి శివశంకర్,అడిట్ ఎస్ఆర్‌పి కాంతయ్య,డిఆర్‌డిఏ పెన్షన్ ఏపిఏ శవమ్మ,ఎంపిడిఓ సౌజన్య కుమారి,ఏపిఓ అనిల్ కుమార్ రెడ్డిలతో పాటు సచివాలయ సిబ్బంది,ఇంజనీరింగ్ మరియు వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), నవంబర్ 09, ప్రభాతవార్త


ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్‌లను కొత్తచెరువు మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో గురువారం ఇండెన్ ఆయిల్ కార్పోరేషన్ ఎజెన్సీ ప్రశాంతిగ్యాస్ ఎజెన్సీ నిర్వాహకులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించి అగ్నిమాపక శాఖ యంత్రాంగం గ్యాస్‌ద్వారా సంభవించే ప్రమాదాలనుండి ఎలారక్షించుకోవాలో తెలియజెప్పారు. ఈసందర్భంగా ప్రశాంతిగ్యాస్ ఎజెన్సీ నిర్వాహకులు పి.వి.సూర్యనారాయణ తనయుడురాజీవ్ మాట్లాడుతూ, ఈ యేడాదిప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ కనెక్షన్ దాదాపు 250 కనెక్షన్లను మంజూరు చేయడంజరిగిందని, కొత్తచెరువు మండలానికి గాను 150 కనెక్షన్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామాంజినేయ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు నాయక్, డిప్యూటీ తహశీల్దార్ స్వాతి, వైసిపి మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, కొత్తూరు మండల ఎస్ఐ సురేష్‌బాబు, విఆర్ఐ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా పని చేయండి

పుట్టపర్తి, నవంబర్ 09, ప్రభాతవార్త

మీ పరిధిలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించి సమర్థ వంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. పుట్టపర్తిరూరల్, ధర్మవరం రూరల్ ఎస్ఐలుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విజయ్‌కుమార్, కృష్ణమూర్తిలు గురువారం ఎస్పి ఛాంబర్ నందు జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వీరు అనంతపురం, చిత్తూరుజిల్లాలో పని చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి వారిని అభినందించి పోలీస్ శాఖకు మంచిపేరువచ్చేలా నడుచుకోవాలని సూచించారు.



జిల్లాఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందిస్తున్న నూతన ఎస్ఐలు

## 18వవార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష

హిందూపురం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త


కార్యక్రమంలో పాల్గొన్న బలరామిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 18వవార్డు ఇందిరానగర్ అర్బన్ క్లీనిక్‌సెంటర్‌లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, హిందూపురం మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బలరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యంకు భద్రత కల్పించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. దీనిని మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నర ఏళ్లలో విద్య, వైద్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ ఏ బ్లాక్ అధ్యక్షులు సాదిక్, కవిత, మల్లికార్జున, సచివాలయం కన్వీనర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

లేపాక్షి, నవంబర్ 9 ప్రభాతవార్త


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

మండలంలోని పి.సడ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న శాసన కోట ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళుతున్న ఆనంద రాజుకు శ్రీరంగరాజులపల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లిన అనిల్‌కుమార్‌లను గురువారం ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంఇఒ కుళ్లాయప్ప, సర్పంచు అశ్వత్థనారాయణ, తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నేటి సమాజంలో గౌరవప్రదమైందన్నారు. విద్యార్థులను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అనంతమైందన్నారు. పిల్లల హృదయాల్లో గుర్తుండిపోయే విధంగా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు సాయినాథ్, విజయశేఖర్, నరసింహులు, గ్రామ పెద్దలు జెకె ప్రభాకర్, కరియప్ప, కోటిపాన్న, శంకర, రఘు, నంజుండప్ప, తదితరులు పాల్గొన్నారు.

## చోళసముద్రం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

లేపాక్షి, నవంబర్ 9 ప్రభాతవార్త


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, పిడి ఆదినారాయణ తెలిపారు. బుధవారం అనంతపురంలోని ఆర్డీటి క్రీడామైదానంలో జరిగిన ఎస్‌జిఎఫ్ ఐ సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ క్రీడల్లో చోళసముద్రం పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం చోళసముద్రం ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన 8వతరగతికి చెందిన గాయత్రి (బేస్‌బాల్), 9వ తరగతికి చెందిన గుణశేఖర్ (బేస్‌బాల్), 9వతరగతికి చెందిన మారుతి (సాఫ్ట్‌బాల్)లను అభినందించారు. వారి విజయానికి కృషి చేసిన పిడి ఆదినారాయణను ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిల క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచారని వారు పేర్కొన్నారు.

## సి.వెంకటాపురంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

లేపాక్షి, నవంబర్ 9 ప్రభాతవార్త


జ్యోతులు నిర్వహిస్తున్న దృశ్యం

వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాల్లో భాగంగా లేపాక్షి మండల బిసలమానేపల్లి పంచాయతీ ఎం.వెంకటావురం గ్రామంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహిళలు, బాలికలు ఎంతో భక్తి శ్రద్ధలతో జ్యోతుల మహోత్సవాన్ని గావించి తమ భక్తిని చాటుకున్నారు. వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని వివిధ రకాల పూలతో అలంకరించి మేళతాళాలతో పురవీధుల్లో మహిళలు, బాలికులు జ్యోతుల ఊరేగింపు నిర్వహించారు. వాల్మీకి మహరాజ్‌కు జై అంటూ నినాదాలతో వేడుకలను నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నరేంద్రబాబు, వాల్మీకి బంధువులతో పాటు ఓబులాపురం సమీప ప్రాంతాల్లోని వాల్మీకులు పాల్గొన్నారు.

## నోటిఫికేషన్ పేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 09, ప్రభాతవార్త


నిరసన తెలుపుతున్న తెలుగుయువత నాయకులు

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి గణేష్ కూడలిలో తెలుగుయువత నాయకులు పట్టుకొని నిరసన కార్యక్రమంచేపట్టారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ ఆదేశాల మేరకు మాజీమంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రంలో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన ఘనుడు జగన్మోహన్ రెడ్డిఅన్నారు. ఐదునెలల్లో సాధారణఎన్నికలు ఉన్నతరుణంలో నోటిఫికేషన్‌ల పేరుతో నిరుద్యోగులను వంచన చేస్తున్న జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇవ్వడంలో పూర్తిగా విఫలమైయ్యారంటూ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రెండు లక్షల 35వేలఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ కుటుంబాలను ఆదుకుంటానని మాఈట ఇచ్చిన సిఎం చెప్పిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో నేటి నుండి అన్ని నియోజకవర్గాల్లో నిరసన కొనసాగిస్తానని తెలిపారు. ఎన్నికలు నాలుగునెలలుఉండగా జాబ్‌నోటిఫికేషన్ విడుదలచేయడం ఓట్లరాజకీయంగా భావించాలని తెలిపారు. నిరుద్యోగులకు జగన్ రెడ్డి తడిగుడ్డతో గొంతుకోశాడని ఆదేవన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆంబులెన్స్ రమేష్, పుట్టపర్తి నియోజకవర్గం అధ్యక్షులు ఓబుల రెడ్డి, ప్రధాన కార్యదర్శి మాలమనోహర్, అమడగూరు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు బొల్లిసుధీర్, కార్యదర్శులు బడా మధుసూదన్ రెడ్డి, టైలర్ రామాంజి, గిరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసిన పల్లె

పుట్టపర్తిటౌన్, నవంబర్ 09, ప్రభాతవార్త


నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పట్టణంలోని కరణం సుబ్రమణ్య స్వామి సహకారంతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ఆటో కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. గురువారం కరణం సుబ్రహ్మణ్యం స్వామి ఇంటిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీపావళి పండుగ పురస్కరించుకొని ఆటో కార్మికులకు నూతనవస్త్రాలు పంపిణీచేశారు. ఈసందర్భంగా పల్లె మాట్లాడుతూ, పండుగ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను కరణం సుబ్రహ్మణ్యం తన సొంత నిధులతో పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కరణం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, దీపావళి పండుగతో పాటు సత్యసాయి జయంతి వేడుకలు కూడా ఈ నెలలోనే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా తన వంతు సహాయంగా ఆటో కార్మికులకు నూతన వస్త్రాలు పల్లె అధ్వర్యంలో పంపిణీ చేయడం సంతోసకరమన్నారు.

## శ్రీసత్యసాయి జిల్లా సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నిక

పుట్టపర్తిటౌన్, నవంబర్ 09, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిఆల్ల సమాఖ్యనూతన పాలకవర్గం ఎన్నికైనట్లు డిపిఎంఎల్‌హెచ్ రామ్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైనపుట్టపర్తిలోని డిఆర్‌డిఎ కార్యాలయం నందు అసిస్టెంట్ సహకార అధికారి రమణారెడ్డి, అనంతపురంజిల్లా సమాఖ్య కార్యవర్గ సభ్యురాలు నీలమ్మ పర్యవేక్షణలో శ్రీసత్యసాయి జిల్లా సమాఖ్య నూతన పాలకవర్గం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో సత్యసాయి జిల్లా సమాఖ్యనూతన పాలక వర్గం అధ్యక్షులురాలుగా హిందూపురంకు చెందిన సిద్ధగంగమ్మ, ఉపాధ్యక్షురాలుగా పుట్టపర్తికిచెందిన సుదారాణి, కోశాధికారిగా ధర్మవరంకు చెందిన రోజ ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులకు డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్‌నరసయ్య, డిపిఎం ఐబి నాగరాజు, డిపిఎం ఎల్‌హెచ్ రామ్మోహన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించి నీటి సరఫరా పునరుద్ధరించండి

-కొనకొండ్లలో సత్యసాయి మంచినీటి పంప్ హౌస్ తనిఖీలో ఎంపీ తలారి రంగయ్య -గ్రామంలో 21 రోజులుగా నీటి సరఫరా చేయకపోవడం సరైంది కాదని అసహనం

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త


పంప్‌హౌస్‌లో మోటారును పరిశీలిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

పంప్‌హౌస్‌లో నెలకొన్న సమస్యలన్నింటినీ పరిష్కరించి గ్రామంలో నీటి సరఫరాను పునరుద్ధరించాలని అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య సూచించారు. గురువారం కొనకొండ్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితో కలిసి నిర్వహించిన సందర్భంగా తాగునీటి సమస్యను ప్రజలు వారి దృష్టికి తెచ్చారు. దీంతో మధ్యాన్నం ఎంపీ తలారి రంగయ్య గ్రామంలోని సత్యసాయి మంచినీటి పథకం పంప్‌హౌస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 21 రోజులుగా గ్రామంలో తాగునీటిని సరఫరా చేయకపోవడం సరైంది కాదని దీనికిగల కారణమేంటని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్‌ను ప్రశ్నించారు. మోటారు కాలిపోయిందని డీఈఈ చెప్పగా ఇన్ని రోజులైనా మరమ్మతులు చేయించకపోవడమేంటని వెంటనే మరమ్మత్తులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు.

## చిల్లవారిపల్లిలో మట్కా బీటర్లు అరెస్టు

తాడిమర్రి, నవంబర్ 9 ప్రభాతవార్త


మట్కా బీటర్లను అరెస్టు చేసిన దృశ్యం

మండలం చిల్లవారిపల్లి గ్రామంలో మట్కా రాస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. గ్రామానికి చెందిన పెద్ద ఓబులేసు, చిన్న ఓబులేసు అనే ఇరువురు మటా్ౖక రాస్తుండగా అందిన సమాచారం మేరకు ఆకస్మిక దాడులు జరిపి అరెస్టు చేశామన్నారు. వీరి నుంచి 12,850 రూపాయలు నగదును స్వాధీనం చేసుకుని మట్కా చీటీలను, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుళ్లు చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, పోలీసులు రమేష్, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారన్నారు.

## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

సోమందేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త


ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీలో గురువారం ఉదయం కుంటపల్లి శ్రీ నివాసులు (34) అనే వ్యక్తి తాను నివాసం ఉంటున్న ఇంటి ఆవరణంలో పై కప్పుకు ఉరివేసుకుని మృతి చెందడం జరిగింది. ఎ స్ఐ విజయ్‌కుమార్ అందించిన వివరాల మేరకు మృతునిధి చిలమత్తూరు మండలం నల్లరాళ్లపల్లి గ్రామం అన్నారు. సోమందేపల్లిలో కూలీకి మగ్గం నేస్తూ జీవించేవాడని, ఇతనికి భార్య లలితతోపాటు ఉండేవాడని తెలిపారు. అయితే భార్య పుట్టింటికి వెళ్లి కాపురానికి రాకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని శవాన్ని పెనుకొండకు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

## వాల్మీకి జయంతికి ఆహ్వానించిన నాయకులు

అమరాపురం,నవంబర్ 9,ప్రభాతవార్త:


సన్మాణం చేస్తున్న దృశ్యం

ఈ నెల 12వ తేదీ న గుడిబండ యందు నిర్వహించే వాల్మీకి జయంతి వేడుకలకు రావాలని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు అంబికా లక్ష్మీనారాయణను గుడిబండ వాల్మీకి సంఘం అధ్యక్షులు కరుణాకర్ ఆధ్వర్యంలో ఆహ్వానించారు.ఈ సందర్భంగా వాల్మీకి సంఘం సభ్యులు అంబికా లక్ష్మీనారాయణను శాలువా పూలమాలలో సన్మాణం చేశారు.వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి రాష్ట్ర నాయకత్వం కృషి చేయాలని విన్నవించారు.

06ATP27_06ATP27.qxd 09-11-2023 PM 10:45 Page 1



# సచివాలయాల్లో వైసీపీ జెండా ఎలా ఎగురవేస్తారు

**- చంద్రబాబునాయుడును మాట్లాడే అర్హత నీకు లేదు**

**- ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణపై మండి పడ్డ సవిత**

పెనుకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సవిత

ప్రభుత్వ సచివాయాల వద్ద వైఎస్ఆర్‌సిపి జెండాను ఎలా ఎగురవేస్తారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుపై అవాకులు చవాకులు మ ఆట్లాడితే సహించేది లేదన్నారు. మీ నాయకుడు పదేళ్ల న ఉంచి బెయిల్‌పై తిరుగుతూ, బాబాయి హత్య కేసులో ఎంపి అవినాష్‌రెడ్డి అరెస్టు కాకుండా కోర్టులను మేనేజ్ చేయడం కాదా అని అన్నారు. నియోజకవర్గంలో ప్రజలందరూ నిన్ను చీదరించుకుంటున్నారని, మీ పార్టీ నాయకులే నిన్ను దూరం పెట్టుతున్నారని విమర్శించారు. నీ ఉ నికి కోసం చంద్రబాబునాయుడుని విమర్శిస్తావా అని మండి పడ్డారు. మాట్లాడే ముందు నోరు అదుపులోని పెట్టుకొని మాట్లాడు శంకర్ నారాయణ ఇంకోసారి మా నాయకుడు చంద్రబాబు గురించి మ ఆట్లాడావో ప్రజలే నీ మీద తిరగబడి ధర్మవరంకు తరిమి తరిమి కొడతారు జాగ్రత్త అని హెచ్చరించారు. ఎవడబ్బ సొమ్ము అని గోరంట్లలో సచివాయాల్లో వైసీపీ జెండా ఎగురవేస్తారు. అధికారులు వైసీపీ నాయకులకు తొత్తులుగా మారారు. ఆమె దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ నాయుడు, చంద్రమౌళి, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు డివి ఆంజినేయులు, రొద్దం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యంన, త్రివేంద్రనాయుడు, నిస్సార్, బాబుల్‌రెడ్డి, మారుతి ప్రసాద్, రాంపురం అంజి, గుట్టూరు శ్రీనివాసులు, కోనాపురం సుబ్బు బాలాజీ నాయక్ డైరెక్టర్ బుసప్ప, వీరచిన్న, నర్సి రెడ్డి, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే..రాజమార్గం

**- జాతీయ లోక్ అదాలత్ ఆవరణ దినోత్సవంలో వక్తలు**

పెనుకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త


మాట్లాడుతున్న జడ్జి శంకర్రావు

రాజీ మార్గమే రాజమార్గమని పలువురు వక్తలు పేర్కొన్నారు. గురువారం కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ ఆవరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి శంకర్రావు, జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ ఫసలు సయ్యద్, బార్ అసోషియేషన్ అధ్యక్షులు నాగరాజులు మాట్లాడుతూ.. కక్షిదారులు రాజీమార్గంలోవెళ్తే అన్నివిధాలా సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. డబ్బు, సమయం వృథా కాకుండా ఉచితంగా పరిష్కారం చేసుకోవచ్చు అన్నారు. రాజీ కోరుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వెనక్కి పొందే అవకాశం ఉందని, పేదలకు ఉ చితంగా న్యాయ సహాయం అందించడం లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశం అన్నారు. కేసులున్న వారు రాజీ మార్గంలో వెళితే.. ఉపయోగం ఉంటుందని వారు అన్నారు. లోక్ అదాలత్ వలస చాలా కేసులు రాజీ మార్గంలో వెళ్తున్నాయని, కేసులు పరిష్కారం అవ్వటం వల్ల మనశ్శాంతితో ప్రశాంతంగా జీవించడానికి అవకాశం ఉందని వారు వివరించారు. డిసెంబర్ 9న మెగా లోక్ అదాలత్ కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ భాస్కర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది శివశర్మ, మహిళా న్యాయవాది రమా పావని, న్యాయ వాదులు పాల్గొన్నారు.


హాజరైన న్యాయవాదులు

# ఇంటి వద్దకే బియ్యం అన్నారు.. కానీ షాపుల వద్దకే వచ్చేలా చేస్తున్నారు

**- కార్డు దారుల నిరసన**

అగళి, నవంబర్ 9 ప్రభాతవార్త


నిరసన వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు

ఇంటి వద్దకే బియ్యం అన్నారు కానీ హెచ్‌డి హళ్లి పంచాయితీ, పి. బ్యాడిగెర పంచాయితీల్లో రేషన్ షాపుల వద్దకు వెళ్లి గత నెలతోపాటు ఈ నెల కూడా నిత్యవసర వస్తువులు తీసుకెళ్తున్నామని కార్డు దారులు ఆవేదన వ్యక్తం చేశారు. గాయత్రి కాలనీ నుంచి ఉల్లెకెరకు కాలీ నడకన వచ్చి బియ్యం తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిం దని, అందుకే గురువారం రోజు కార్డు దారులు ఉల్లెకెర వద్ద నిరసన వ్యక్తం చేశారు. అదే విధంగా పి.బ్యాడిగెర పంచాయితీలో సైతం ఇదే తంతు. కెంకెర డీలర్ రాజీనామా చేయడంతో కెంకెర నుంచి బ్యాడిగెరకు వచ్చి నిత్యావసరాలను తీసుకెళ్తున్నామని కార్డు దారులు తెలిపారు. ఇనగలూరు డీలర్ కూడా రాజీనామా చేసినట్లు డిప్యూటీ తహశ్శీల్దారు సుబ్బారావు తెలిపారు. ఇక్కడ కూడా కార్డు దారులు నిత్యావసరాల కోసం ఇ బ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన అగళి 12వ షాపుకు సంబంధించి నిత్యావసరాలు ఇంత వరకు అందలేదని 9వ తేది అయినా నిత్యావసరాలు అందకపోవడంతో ఎస్సీ కాలనీ వాసులు బియ్యం లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మేము పస్తులుంటున్నామని, అప్పులు చేసి అధిక ధరలకు అంగళ్లలో బియ్యం తీసుకోలేని పరిస్థితి ఉందని, గత నెల నుంచి సమస్యను ఎదుర్కొంటున్నామని, కార్డు దారులు అంటున్నారు. విఆర్‌ఓ అథెంటికేషన్‌తో రేషన్ బియ్యాన్ని ఇస్తున్నారు కానీ ఇళ్ల వద్దకు వచ్చి ఇవ్వడం లేదన్న విషయంపై డిప్యూటీ తహశ్శీల్దారును వివరణ కోరగా ఎండిఓ ఆపరేటర్ అప్‌స్టాండ్ అయిన కారణంగా సకాలంలో కార్డు దారులకు ఇంటింటికీ బియ్యం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

# సంక్షేమం కొనసాగాలంటే మరోదఫా జగన్ సిఎం కావాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రజాసంక్షేమం అభివృద్ధి జరగాలన్నా, కొనసాగాలన్నా, పేదలు అభివృద్ధి చెందాలన్నా మరోదఫా జగన్ ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని ఎంపిపి విశాలాక్షి, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అబ్బేదొడ్డి గ్రామ సర్పంచు లావణ్య అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రాజీవ్‌రెడ్డి, వైకాపా కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కరువు నివారణకు చర్యలు చేపట్టాలి

**- జెడిఎస్ పార్టీ నాయకులు డిమాండ్**

పావగడ, నవంబర్ 9 ప్రభాతవార్త


విలేకర్లతో మాట్లాడుతున్న జెడిఎస్ పార్టీ నాయకులు

తుమకూరు జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై జెడిఎస్ పార్టీ అన్ని తాలూకాలలో పర్యటించి కరువుపై నమీక్షించారు. గురువారం పావగడ తాలూకాలో ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్‌సి అంజినప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్పలు పార్టీ నాయకులతో కలిసి తాలూకాలోని గుండార్లహళ్లి క్యాతగాని చెరువు తదితర గ్రామాలలో పర్యటించి పంటలపై రైతులతో సమాలోచన నిర్వహించారు. అనంతరం తహశీల్దారు వరదరాజులుతో కరువు పరిస్థితులపై చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో వర్షాలు లేక కరువుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కరువు నివారణ కోసం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పార్టీ తాలూకా అధ్యక్షుడు యన్.ఎ.ఈరన్న, సొగడు వెంకటేష్, గోవిందబాబు, బాలరామిరెడ్డి, రాజశేఖర్, యం.కె.నారాయణ, గంగాధర్‌నాయుడు, అక్కులప్పనాయుడు తదితరులు ఉన్నారు.

# రైతుల ద్రోహి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి..!

**-కరువు సహాయక చర్యలు చేపట్టడంతో ఘోరంగా విఫలమైన ప్రభుత్వం-గంజి తాగి నిరసన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్-ఈనెల 14, 15 తేదీల్లో మండల తహశీల్దార్ ఆఫీసుల ముందు ధర్నాలు**

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త


పట్టణంలోని ప్రైవేటు బస్టాండు ఆవరణంలో రాగి గంజితాగి నిరసన తెలుపుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ తదితరులు


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

కరవు సహాయక చర్యలు చేపట్టడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రైతు ద్రోహిగా నిలిచారని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ వాపోయారు. కరవు తీవ్రత అద్దం పట్టేలా గురువారం సీపీఐ పార్టీ ఉరవకొండ పట్టణంలో రాగి గంజి తాగి నిరసన తెలియజేసే కార్యక్రమం ఉరవకొండ పట్టణంలోని ప్రవేటు బస్టాండు లో చేపట్టగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ప్రజలు, రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గంజి తాగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సి.జాఫర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉందన్నారు. ఉరవకొండ ప్రాంతంలో జీబీసీ కింద 16వేల ఎకరాల్లో మిపర, పత్తి తదితర పంటలు సాగు చేశారని, హంద్రీనీవా కింద మరో 20వేల ఎకరాలు, హెచ్ఎల్‌సీ కింద 10వేల ఎకరాలు పంట పెట్టారని నేడు ఆయా పంటల పరిస్థితి కాలువకు నీటిని బంద్ చేస్తుండటంతో అగమ్య గోచరంగా మారిందన్నారు. జిల్లాలో 31 మండలాలకు గాను 28 మండలాలనే కరవు మండలాలుగా ప్రకటించారని బెలుగుప్ప, యల్లనూరు, బొమ్మనహాల్ మండలాలను కరవు మండలాలుగా ప్రకటించాలన్నారు. రబీ పంట కాలంలో 50వేల హెక్టార్లకుగాను 80శాతం పప్పుశెనగ సాగు చేశారన్నారు. రైతు భరోసా కింద 13,500 ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని 6,000 రూపాయలు పీయం కిసాన్ కింద మూడు విడతలుగా ఇస్తుండగా మిగిలిన 7,500 రూపాయల్లో 5,000 రూపాయలు ఒకసారి, మిగిలిన 2,500 ఒకసారి వేస్తుండగా మొన్న పుట్టపర్తిలో జరిగిన కార్యక్రమంలో 4,000 రూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తున్నామని సీయం బటన్ నొక్కారని అయితే కేవలం 2,000 రూపాయలు మాత్రమే పడ్డాయన్నారు. రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు పంటనష్ట పరిహారం అందించాలని, పంటలు వేయని వారికి 15వేల రూపాయలు అందించాలన్నారు. రైతులు చేసిన అప్పులన్నీ మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని, వ్యవసాయ గిట్టుబాటుకాక రైతు కూలిగా మారుతున్నాడని పొట్టచేతబట్టుకొని వలస పోతున్నారని వాటిని ఆపి రైతు పొలంలోనే పంట పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకం కింద పనులు కల్పించాలని, వలస పోతున్నవారు చిన్నపిల్లలను ఇళ్లవద్ద వదిలేసి పోతున్నారని వారికి పౌష్టికాహారం ఇవ్వాలని, పశుగ్రాసాన్ని ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. బ్రిటీష్ కాలంనాటి కరవు మ్యానువల్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. కాలువ నిర్మాణాలు చేపట్టి పంటలకు నీటిని అందించాలని ఇవన్నీ చేయకుండా కేవలం మాయమాటలతో కాలం వెళ్లబుచ్చుతున్న ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. సంక్షేమ పథకాల పేరుతో బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి డబ్బులు వేస్తామని చెబుతున్న ప్రభుత వ్ం పావలా ఇచ్చి ముప్పావులా లాక్కొంటోందని మండిపడ్డారు. సంక్షేమం ముసుగులో దోపిడి జరుగుతోందని ఇసుక, మద్యం, మట్టి మాఫియా దోచుకొంటోంద న్నారు. కరవు సహాయ చర్యలు చేపట్టని పక్షంలో ఈనెల 14, 15 తేదీల్లో తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి మనోహర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు, పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు మండలాల కార్యదర్శులు తలారి మల్లి, సుల్తాన్, వెంకటేష్, మహిళా సంఘం నాయకులు వన్నూరమ్మ, సంజమ్మ, తోపుదుబండ్ల సంఘం నాయకులు చక్రధర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగనే ఎందుకు కావాలంటే

అగళి, నవంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా కొత్తకార్యక్రమాన్ని జగన్ ప్రభుత్వం తీసుకొచ్చింది. అందులో భాగంగా 10వ తేది అగళి సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంపై సచివాలయం వద్ద సభ నిర్వహిస్తామని ఎంపిడిఓ రవిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, సర్పంచు గృహ సారధులు, వాలెంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు హాజరు కావాలని తెలిపారు. జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ఈ కార్యక్రమంలో తెలియజేస్తామన్నారు.

# ఎట్టకేలకు గుత్తి చెరువుకు నీరు




గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని చెరువు ఎండిపోవడంతో భూగర్భజలాలు ఇంకిపోయి తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో ఎట్టకేలకు వైటిచెరువు నుండి కాలువల ద్వారా గుత్తి చెరువుకు నీటిని మళ్లించారు. దీనికితోడుగా బుధవారం రాత్రి భారీగా వర్షం కురవడంతో ఆ నీరు కాస్తా చెరువులో చేరింది. దీంతో 7.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఉరుములు, మెరుపుల దాటికి గ్రామాల్లోని పలు గృహాలు స్వల్పంగా దెబ్బతిన్నాయి. కాగా చెరువును గురువారం వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, ఇంజనీర్, నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించారు.

# మరింత మేలు జరగాలంటే జగనే సీయంగా ఉండాలి..!

**-చాబాలలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

రాష్ట్ర ప్రజలకు రానున్న రోజుల్లోనూ మరింత మేలు జరుగాలంటే రాష్ట్రానికి జగనే సీయంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తొలుత స్థానిక గ్రామ సచివాలయంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలిసి గడిచిన నాలుగేళ్లలో గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టిన నిధుల వివరాలను తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సమావేశం నిర్వహించి బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఎంత మేలు చేశారో తెలియజేయాల్సిన బాధ్యత వాలంటీర్లు, గృహసారథులు, పార్టీ నాయకులు, కార్యకర్తలపైనే ఉందన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రజలకు వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా 4.65 లక్షల కోట్ల రూపాయలను ప్రత్యక్షంగా, పరోక్షంగా అందించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో పార్టీ కండువాలు కప్పుకున్న వారికే సంక్షేమ ఫలాలు అందేవని నేడు జగన్ పాలనలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా ఫలాలు అందుతున్నాయన్నారు. అయితే జగన్‌పై ప్రతిపక్ష పార్టీలు, వారి అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తోందన్నారు. అందుకే రాష్ట్రానికి జగనే మళ్లీ ఎందుకు కావాలో వివరించడానికి 45 రోజులపాటు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జగదీష్, ఎంపీపీ దేవిబాయి, ఎంపీడీఓ విజయలలిత, తహశీల్దార్ అనీల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సుశీలమ్మ, ఎంపీటీసీ పెన్నహోబిళం, వజ్రకరూరు సర్పంచ్ మోనలిసా, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, నాయకులు నారాయణప్ప, సుధీర్‌రెడ్డి, వైద్యనాథ్‌రెడ్డి, ఉస్మాన్, సామానాయక్, మహానందరెడ్డి, శ్రీనివాసులు, మారెన్న, మోహన్, నాగరాజు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.


సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించిన నిధుల వివరాలు తెలియజేసే బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

# ఏకపక్షంగా కొత్త ఓటర్లను నమోదు చేస్తున్నారు..!

**-రాజకీయ పార్టీల సమావేశంలో నిలదీసిన టీడీపీ బెలుగుప్ప మండల ప్రతినిధులు**

**-విచారణ అందరితో కలిసి చేసినట్లు కలెక్టర్ ఈసీకు నివేదిక పంపడంపై అభ్యంతరం**

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త


తహశీల్దార్ జి.శ్రీధర్‌మూర్తి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గస్థాయి రాజకీయ పార్టీల సమావేశం

నియోజకవర్గంలో ఏకపక్షంగా కొత్త ఓటర్లను నమోదు చేస్తున్నారని తాము ఇచ్చిన దరఖాస్తులను పరిగణిలోకి తీసుకోవడం లేదని తెలుగుదేశం పార్టీ బెలుగుప్ప మండల ప్రతినిధులు మల్లి, తిప్పయ్య వాపోయారు. అర్హతలేని వారిని కూడా ఓటర్లుగా చేరుస్తున్నారని గతంలో జరిగిన సమావేశాల్లోనే తాము ఆధారాలతో ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తాము సమావేశాలకు రావడం సమస్యలను తెలియజేయడం వెళ్లడంతప్ప ఏవీ పరిష్కారం కావడంలేదని మాకు కంఠశోష మాత్రమే మిగులుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మధ్యాన్నం ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గస్థాయి రాజకీయ పార్టీల సమావేశం తహశీల్దార్ జి.శ్రీధర్‌మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశం ఆద్యంతం రాజకీయ పార్టీల ప్రశ్నలు, నిరసనలతోనే కొనసాగింది. బెలుగుప్ప మండలం వెంకటాద్రిపల్లిలో ఒక మహిళకు ఓటు ఉండగా బీఎల్ఓతో సంబంధం లేకుండా కొత్తగా బెలుగుప్పలో ఆమెను ఓటరుగా నమోదు చేశారని టీడీపీ ప్రతినిధులు తిప్పయ్య, మల్లి వాపోయారు. కూడేరు మండలంలో వయసు అర్హతలేని వారిని ఓటర్లుగా చేర్చారని ఇదివరకు జరిగిన సమావేశాల్లో పక్కా ఆధారాలతో పిర్యాదు చేసినా నేటికీ చర్యలు తీసుకోలేదన్నారు. శని, ఆదివారాల్లో జరిగిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు తూతూమంత్రంగా జరిగాయని ఈ కార్యక్రమం గూర్చి దండోరా కూడా వేయించలేదన్నారు. నియోజకవర్గంలో ఫారమ్-7లపై ఎంపీ రఘురామకృష్ణంరాజు, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఇచ్చిన అభ్యంతరాలపై విచారణ జరుగగా బీఎల్‌ఏ సంతకాలు లేకుండా విచారణ అందరితో కలిసి చేసినట్లు కలెక్టర్ ఎన్నికల సంఘానికి నివేదిక ఎలా పంపుతారని బీఎల్ఓలు బీఎల్ఏలను ఎక్కడా కలుపుకొని పోలేదని టీడీపీ వజ్రకరూరు మండల ప్రతినిధి నూతేటి వెంకటేష్ వాపోయారు.వైసీపీ ప్రతినిధి బోయ సుంకన్న మాట్లాడుతూ ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంచేస్తే దొంగఓట్లను సునాయాసంగా ఏరివేయవచ్చని సూచించా రు. ఫారమ్-7 అభ్యంతరాల వివరాలు, వాటిపై తీసుకున్న చర్యలపై జాబితాలు ఎన్నిమార్లు అడిగినా ఇవ్వడంలేదని జనసేన పార్టీ ప్రతినిధి చంద్రశేఖర్, సీపీఎం ప్రతినిధులు రంగారెడ్డి, మధుసూదన్, బీజేపీ ప్రతినిధి హరిప్రసాద్‌చౌదరి వాపోయారు. ఎన్నికల్లో ఓటర్లకు డబ్బు మద్యం పంచే వారి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని సీపీఎం ప్రతినిధి మధుసూదన్ కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్ర, సీనియర్ సహాయకులు యం.బి.సాయి క్రిష్ణ వంశీ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు సోనియా శీనా, ఇంద్రావతి ఓబులేసు, టీడీపీ ప్రతినిధులు పి.రాజేష్, యం.రామాంజినేయులు, బి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


వివిధ సమస్యలపై ప్రశ్నిస్తున్న బెలుగుప్ప మండల టీడీపీ నాయకుడు తిప్పయ్య

**రెండు పార్టీల నుండి 18,216 ఓట్ల తొలగింపులకు పిర్యాదులు:**

నియోజకవర్గంలో 18,216 ఓట్ల తొలగింపులకు ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, టీడీపీల నుండి పిర్యాదులు వచ్చాయని ఏఈఆర్ఓ, తహశీల్దార్ జి.శ్రీధర్‌మూర్తి ప్రకటించారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ద్వారా 14,435 ఓట్లు తొలగించాలని పిర్యాదురాగా అందులో 5,265 రిపీటెడ్ పేర్లు ఉండగా 9,185 మందిపై విచారణ జరుపాల్సి ఉందన్నారు. ఎంపీ రఘురామకృష్ణంరాజు నుండి 9,029 ఓట్ల తొలగింపులకు పిర్యాదు వచ్చిందన్నారు. రెండింటిలోనూ 560 పేర్లు మళ్లీ రిపీట్ అయ్యాయన్నారు. ఇందులో 4,305 చనిపోయిన ఓటర్లు ఉండగా 3,986 ఓట్ల తొలగింపులకు బీఎల్ఓల ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని వివరించారు. వలస ఓటర్లపై నిర్ణయం తీసుకోవడానికి ముందు నోటీసులు ఇచ్చి 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని సూచించడం జరుగుతుందని ప్రతిఒక్కరూ ఏదో ఒకచోట ఓటు హక్కు కలిగి ఉండేలా చూస్తామని ఎవరి ఓటును గుడిగా తొలగించమని తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి వివరించారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారంకై వినతి

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త


ఎస్‌టిఒకు పెన్షనర్లు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

దీర్ఘకాలంగా వున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌ట్రెజరీ అధికారి సురేష్‌బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ ప్రతి నెలా 1వతేదీ ఇవ్వాలని, ప్రభుత్వ జిఒ ఆరియర్స్ చెల్లించాలని, 70 సంవత్సరాలు పైబడిన పెన్షనర్లకు 10 శాతం క్వాంటం చెల్లించాలన్నారు. అదేవిధంగా ఈహెచ్ఎస్ స్కీం మేరకు అన్ని ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందించాలని, తదితర సమస్యలను వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అబూబకర్, రామ్మోహన్, లక్ష్మీనారాయణరెడ్డి, జెన్నే కుళ్లాయిబాబు, గుత్తి, పెద్దవడుగూరు, పామిడి మండలాల పెన్షనర్లు పాల్గొన్నారు.

# గుత్తి ఎస్ఐగా నబీరసూల్ బాధ్యతలు స్వీకరణ

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త


ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన దృశ్యం

గుత్తి అర్బన్ పోలీసు సర్కిల్ నూతన ఎస్ఐగా గురువారం నబీరసూల్ బాధ్యతలు చేపట్టారు. స్థానికంగా వున్న ఎస్ఐ రామృష్ణారెడ్డి పదోన్నతిపై వెళ్లగా మరో ఎస్ఐ శ్రీనివాసులును బదిలీ చేశారు. ఈ స్థానంలో అనంతపురం త్రీటౌన్ నుండి ఆయనను బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, నేరాలు అరికట్టేందుకు కృషి చేస్తానని ఎస్ఐ పేర్కొన్నారు.

# గుత్తి ప్రభుత్వాసుపత్రి తనిఖీ

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త


ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని గురువారం జిల్లా కుష్టు, ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారి డాక్టర్ అనుపమ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలను పర్యవేక్షించారు. ఒపి విభాగం, మందుల విభాగాన్ని తనిఖీ చేశారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి డాక్టర్ విష్ణుమూర్తి, వైద్యులు పాల్గొన్నారు.

# జాతీయ న్యాయ సేవా దినోత్సవం


మాట్లాడుతున్న మండల న్యాయసేవాధికారసంస్థ చైర్మన్ అశోక్‌కుమార్

మడకశిర నవంబర్ 09 ప్రభాతవార్త; పట్టణంలోని కోర్టుఆవరణంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆర్ అశోక్‌కుమార్ పాల్గొని ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. లోక్ అదాలత్‌లో రాజీ మార్గము ద్వారా సులభ పద్ధతులతో కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గోపినాథ్, గోపాల్‌రావు, విజయభాస్కర్, నాగరాజు, దివాకర్, రాజన్న, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీలో 54,376 రూపాయలు రికవరీ

తాడిమర్రి, నవంబర్ 9 ప్రభాతవార్త


ప్రజా వేదిక నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో 17వ విడత గ్రామీణ ఉపాధిహామీ పధకంలో 54,376 రూపాయలను రికవరీ చేసినట్లు ఎండిఓ విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం ఎండిఓ కార్యాలయం వద్ద నిర్వహించిన సామాజిక తనిఖీ 17వ విడత చర్చా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డ్వామా పిడి రామాంజినేయులు, జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రాజ్‌కుమార్, ఎస్ఆర్‌పి కాంతయ్య, ఏటిఓ సంజీవరెడ్డి, ఇంజినీరింగ్ కన్సల్టీ అశోక్‌కుమార్, పంచాయితీ ఏఈ రవికుమార్, ఆర్‌డబ్ల్యూసి ఏఈ లక్ష్మి, సచివాలయ సిబ్బంది, కూలీలు, మేట్స్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపికి భవిష్యత్తు టీడీపీతోనే

**- టిడిపి పెనుకొండ ఇన్‌చార్జ్ బికె.పార్థసారథి**

సోమందేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త


చాలకూరులో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న బికె.పార్థసారథి

ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు ఆగమ్యగోచరంగా తయారైన పరిస్థితుల్లో రాష్ట్రం, ప్రజల భవిష్యత్తు బాగుపడాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని, హిందూపురంపార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పెనుకొండ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బికె.పార్థసారథి పేర్కొన్నారు. గురువారం చాలకూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వె ళ్లి భవిష్యత్తు పరిణామాల గురించి కూలంకుషంగా వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాల్సిన ఆవస్యకతను వివరించారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, ఈ సందర్భంగా గ్రామంలోని పలు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని తలపించే విధంగా ప్రజలకు ఓటు కోసం అభ్యర్థించారు. టిడిపి ఇప్పటికే రాష్ట్ర ప్రజల కోసం టిడిపి మినీ మేనిఫెస్టో 6 రకాల సంక్షేమ పథకాలను ప్రనకటించిందని అందులో 18 ఏళ్ల నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500, దీపం పథకం కింద ఏడాదికి 3 సిలెండర్లు, అవసరమైతే అదనంగా మరొక సిలెండర్, యువగళం నిధి కింద నిరుద్యోగులకు నెలకు 3వేలు అందజేత, అదే విధంగా మహిళలకు ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రతి ఇంటికీ నీటి కొళాయిలు అందించడం వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో పార్థ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొస్తే నిరుద్యోగులకు ఇళ్లు, ప్రతి గ్రామంలో రోడ్లు వేయిస్తామన్నారు. 2014-2019 మధ్య టీడీపీ పాలనలో రాష్ట్రం ప్రగతి పథం వైపు దూసుకెళ్లిన విషయం తెలియజేశారు. సైకో పోవాలి సైకిల్ రావాలి, బాబుతోనే బంగారు భవష్యత్తు అనే నినాదాలు ప్రజల చేత చేయించారు. చాలకూరు ప్రజలు అడుగడుగునా పార్థసారధిపై పూల వర్షంకురిపిస్తూ పెద్ద ఎత్తున సంఘీభావం ప్రకటిస్తూ టిడిపితోనే ఉంటామన్న సూచనలు అందించారు. కార్యక్రమంలో తేదేపా సీనియర్ నాయకులు భానుకీర్తి, సిద్దలింగప్ప, సంజీవరెడ్డి, రామకృష్ణలతోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

